





www.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య చిత్ర

www.suryaa.com

శుక్రవారం 31 మే 2024




# బోర్ కొడుతున్న కామెడీ సినిమాలు?



# బోర్? కొడుతున్న కామెడీ సినిమాలు

**“నవ్వు కూడా ప్లాస్టిక్ పూవులా ఆర్టిఫిషియల్ తయారైన ఈ రోజుల్లో.. దర్శకుడు ‘ఇ.వి.వి’లా, హాస్య బ్రహ్మ జంధ్యాల గారిలా నవ్వించగలిగేది ఎవరు ?,అగ్నికి వాయువు తోడైనట్టుగా ఓ హాస్య దర్శకుడికి మరో గొప్ప హాస్య రచయిత తోడు అవ్వాలి. అప్పుడే హాస్యం పండుతుంది... పెదాల మీదకు చిరు నవ్వు వస్తోంది.. ’ ఇది ప్రస్తుత ప్రేక్షకుడి కోరిక. హాస్య చిత్రాలు చాలా కాలంగా అన్ని వయసుల ప్రేక్షకులను థియోటర్లకు రప్పించే “కుటుంబ చిత్రాలు”గా రికార్డుకెక్కాయి. ఫ్యాక్షన్?, రొమాంటిక్ చిత్రాలను సైతం పక్కన నెట్టి కామెడీ చిత్రాలు భారీ వసూళ్లు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ, ఇప్పుడు హాస్యభరిత చిత్రాలు ఎక్కడా కనిపించడం లేదు. కామెడీతో ఆకట్టుకుంటామంటూ తారలు చెప్పుతున్నా.. థియోటర్లలో మాత్రం బోర్? తెప్పిస్తున్నాయి. సినీ దర్శకులు, రైటర్లు స్వచ్ఛమైన వినోదం పంచాలనే కోణాన్న వదిలేశారు. ఇప్పుడు కామెడీ కూడా శృతి మించిపోతున్నది. డబుల్? మీనింగ్? డైలాగులు, ఎక్కడెక్కడో చూపులు.. కెమెరాలు కూడా అక్కడే చూపించడం వంటి సన్నివేశాలు ప్రేక్షకులను సినిమాకు దూరం చేస్తున్నాయి. ఇటీవల వచ్చిన ఇలాంటి కామెడీ కథాంశం సినిమాలు కూడా ఆకట్టుకోలేకపోతున్నాయి. దీంతో హాస్య చిత్రాలకు ప్రేక్షకులు దూరమవుతున్నారు.**

## మనోళ్లే ఫేమసే

తెలుగు సినీ పరిశ్రమలో పూర్తి హాస్య చిత్రాలు తీసేవారు. ఒకప్పుడు తెరపై కామెడీ తారలను చూస్తేనే.. ప్రేక్షకుడు నవ్వుకునేవాడు. కానీ, ఇప్పుడు ఎందుకో ఎక్కువ మంది దర్శకులు, రైటర్లు కామెడీ కథనాలను ఎంచుకున్నా.. హాస్యం పండించడం లేదు. మంచి ఫామ్ లో ఉన్న ఆ అనిల్ రావిపూడి వంటి దర్శకుల సినిమాల్లో ఒకటీ, రెండు సీన్లు నవ్వు తెప్పించినా.. మళ్లీ అవే రిపీట్? కావడంతో ప్రేక్షకుడు ఆస్వాదించలేకపోతున్నాడు. దీంతో తెలుగు హాస్య కథకుల కొరత ఉందంటూ స్పష్టమవుతున్నది.

పాత సినిమాలు గుర్తుకు వస్తాయా.. ఆ పేర్లు వింటేనే నవ్వాపుకోలేని పరిస్థితులు ఉంటాయి. అహానా పెళ్ళంట, అప్పుల అప్పా రావు,ఆ ఒక్కటీ అడక్కు, జంబలకడి పంబ ఇలా మొదలెట్టి హాస్య చిత్రాలకు ఒక స్థాయి తెచ్చారు జంధ్యాల, ఇ.వి.వి. హాస్య చిత్రాలే కాదు, కమర్షియల్ చిత్రా లు, ఆమె తరహా సందే శాత్మక చిత్రాలు ఇలా సినిమా ఏదైనా వీరిద్దరూ కామెడీ ట్రాక్స్ కి పెద్ద పీట వేసేవారు. కానీ ఆ చిత్రాలు ఈ జనరేషన్‌కి కనెక్ట్ కాకపో వచ్చు. కొంచెం ప్రాక్టికల్‌గా మాట్లాడుకుంటే.. ఈ హాస్యం అనే జోనర్ కి సినిమాల్లో లైఫ్ చాలా తక్కువ. అలాగే హాస్య దర్శకులకు కూడా ఎక్కువ స్పాన్ ఉండదు. జంధ్యాల గారు 80వ దశకంలో ఓ వెలుగు వెలిగారు. 90వ దశకం వచ్చేసరికి ఆయనకు ఉద్వాసన పలికే శారు. మరొక దర్శకుడు రేలంగి నరసింహారావుగారు కూడా విజయవంతమైన హాస్య చిత్రాలు తీశారు, కానీ ఆయన కూడా 90ల చివరికి వచ్చేసరికి నమస్కారం పెట్టారు. ఇ.వి.వి గారి కెరీర్ కూడా 2000 వ సంవత్సరం వచ్చేసరికి తగ్గడం మొదలైంది. మరి, ఇ.వి.వి గారి తర్వాత ఆ స్థాయి హాస్యంతో నవ్వించే దర్శకులు రాలేదు. మధ్యలో శ్రీనువైట్ల వచ్చినా ఎక్కువ కాలం నిలబడలేదు. అసలు హాస్య దర్శకులకు దర్శకుడిగా లైఫ్ స్పాన్ తక్కువ ఉంటుంది. కాబట్టి ఎప్పటికప్పుడు హాస్య దర్శకులు వస్తూనే ఉండాలి. అప్పుడే తెలుగు తెర నవ్వు ఆగదు. ప్రస్తుత జన రేషన్‌లో కామెడీ హీరో అనగానే అందరికీ టక్కున గుర్తుకు వచ్చే పేరు అల్లరి నరేష్ దే.





ఈయన తండ్రి స్టార్ డైరెక్టర్ ఈవివి సత్యనారాయణ అయినప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుని ఇప్పటివరకు ఇండస్ట్రీలో కొనసాగుతూ కామెడీ హీరోగా రాజేంద్రప్రసాద్ తర్వాత అల్లరి నరేషే అన్నట్లుగా ముందుకు వెళ్తున్నారు. అయితే, ఈ మధ్య కాలంలో అల్లరి నరేష్ నుండి కామెడీ సినిమాలు రావడం లేదు. నాంది,ఇట్లు మారేడుపల్లి నియోజకవర్గం, ఉగ్రం వంటి సినిమాలు వస్తున్నాయి.అయితే కామెడీ సినిమాలను వదిలేసి అల్లరి నరేష్ ఇలా యాక్షన్ సినిమాలు చేయడంతో.. ఇప్పుడు కామెడీ సినిమాలు తీసినా పెద్దగా క్లిక్? కావడం లేదు.

నిజానికి, కామెడీని సినిమా మొత్తం చేస్తూ నవ్వించడం అనేది మామూలు విషయం కాదు.ఇక అల్లరి నరేష్ సినిమాల్లో చాలావరకు ఫ్యామిలీ మొత్తం కూర్చుని చూసి నవ్వుకునేలా ఉంటాయి. ఈయన సినిమాలకు చాలా మంది అభిమానులు ఉంటారు.అయితే ఈయన కొన్ని సినిమాల్లో చేసిన తర్వాత





స్టార్ హీరోలు తమ సినిమాల్లో చేసే కొన్ని హిట్ అయిన సన్నివేశాలను తన సినిమాల్లో కాపీ చేసి వాటిలో నటించేవారు. అయితే అలా స్టార్ హీరోల సినిమాల్లో చూసి అలాగే అల్లరి నరేష్ సినిమాలలో చూసేసరికి చాలా మంది జనాలకు బోర్ కొట్టినట్లుగా మారింది. ఇక ఈయన సినిమాలు ఇలాగే రిపీట్ అయ్యేసరికి ఒకవర్గం అభిమానులు ఈయన సినిమాలు చూడడమే మానేశారట.

## కామెడీ హీరోస్?

తెలుగులో కామెడీ సినిమాలు చాలానే ఉన్నాయి. ఒకప్పుడు తెలుగు సినిమాల్లో కామెడీ అనేది ఒక సెపరేట్ ట్రాక్ మాదిరిగానే ఉంది. అయితే రాను రాను, కామెడీ ఓ డిఫరెంట్ జోనర్ సినిమాగా కూడా ఆవతరించింది. తర్వాతి కాలంలో ఫుల్ లెంగ్త్ కామెడీ సినిమాలు కూడా రావడం ప్రారంభమయ్యాయి.

తెలుగు కామెడీ సినిమాల చరిత్రను ఒకసారి పరిశీలిస్తే 1940 ల ప్రాంతంలోనే ఈ ఒరవడి ప్రారంభమైందని చెప్పవచ్చు. లంకా సత్యం అనే డ్రామా ఆర్టిస్టు కథానాయకుడిగా “బారిస్టర్ పార్వతీశం” చిత్రాన్ని తీశారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన కాపీలు ప్రస్తుతం ఎక్కడా అందుబాటులో లేవు. తర్వాత పౌరాణిక, సాంఘిక చిత్రాలు రాజ్యమేలుతున్న కాలంలో రాజబాబు, పద్మనాభం లాంటి నటులు కొన్ని సందర్భాల్లో ఫుప్ లెంగ్త్ సినిమాలు కూడ చేశారు. రాజబాబు (పిచ్చోడి పెళ్లి), పద్మనాభం (జాతకరత్న మిడతంబొట్లు) లాంటి సినిమాలు అందుకు ఉదాహరణ. జానపద చిత్రాల్లో “పరమానందయ్య శిష్యుల కథ” అనేది కూడా మంచి కామెడీ చిత్రమే. ఎన్టీఆర్ నటించిన మాయాబజార్, రాముడు భీముడు, యమగోల లాంటి సినిమాల్లో మంచి కామెడీ ట్రాక్స్ ఉన్నాయి. ఏదేమైనా, తెలుగు సినిమా చరిత్రలో తొలిసారిగా పూర్తి స్థాయిలో హాస్యకథ చిత్రాలకు పెద్దపీట వేసింది జంధ్యాల గారనే చెప్పాలి. తర్వాత బాపు, సింగీతం శ్రీనివాసరావు, రేలంగి నరసింహారావు, ఎస్వీ కృష్ణారెడ్డి, వంశీ, ఇవివి సత్యనారాయణ లాంటి దర్శకులు కూడా తమ మార్కు కామెడీ సినిమాలు తీశారు. రాజేంద్రప్రసాద్, నరేష్, చంద్రమోహన్ లాంటి నటులు “మంచి కామెడీ స్టార్స్”గా కితాబు పొందారు. తర్వాతి కాలంలో అల్లరి నరేష్, వేణు లాంటి నటులు ఆ లోటు తీర్చారు.

రాజేంద్రప్రసాద్ : అహా నా పెళ్ళంట, ఎదురింటి మొగుడు పక్కింటి పెళ్ళాం, రాజేంద్రుడు గజేంద్రుడు, మాయలోడు, ఏప్రిల్ 1 విడుదల, లేడీస్ టైలర్, గోల్ మాల్ గోవిందం, అప్పుల అప్పారావు, బంధువులొస్తున్నారు జాగ్రత్త,

దొంగ కోళ్లు

నరేష్ : జంబలకిడిపంబ, పెళ్లి కొడుకు, చిత్రం భళారే విచిత్రం, హై హై నాయకా, శ్రీవారికి ప్రేమలేఖ, రెండు జెళ్ళ సీత, చూపులు కలసిన శుభవేళ, బావా బావా పన్నీరు, శ్రీవారి గోల, శ్రీ కనక మహాలక్ష్మి రికార్డింగ్ డ్యాన్స్

2వ పేజీ తరువాయి... ట్రూప్

చంద్రమోహన్ : రామారావు గోపాలరావు, కలహాల కాపురం, కయ్యాల అమ్మాయి కలవారి అబ్బాయి

అలీ : యమలీల, ఘటోత్కచుడు, చిన్నబ్బులు, పిట్టలదొర

సునీల్ : అందాల రాముడు, మర్యాద రామన్న

అల్లరి నరేష్ : అల్లరి, అత్తిలి సత్తిబాబు, కత్తి కాంతారావు, బెట్టింగ్ బంగార్రాజు, బెండు అప్పారావు, బ్లేడ్ బాబ్జి, సుడిగాడు, సీమశాస్త్రి

నవీన్ పొలిశెట్టి : జాతిరత్నాలు, డీజే టిల్లు, డీజే టిల్లు -2

శ్రీవిష్ణు : బ్రోచేవారెవరురా










## నవ్వుల దాదా

బ్రహ్మానందం... తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేని పేరు. ఆ పేరు చెబితే చాలు పెదవులపై చిరునవ్వు వచ్చేస్తుంది. ఆ ఇమేజ్ అటువంటిది. ఒకటా? రెండా? వెయ్యికి పైగా సినిమాలు చేశారు. వందల పాత్రలతో ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు. 'అహ నా పెళ్ళంట'లో అరగుండు క్యారెక్టర్ నుంచి మొదలు పెడితే 'మనీ'లో ఖాన్ దాదా, 'యమ లీల'లో చిత్రగుప్తుడు, 'అనగనగా ఒక రోజు'లో మైఖేల్ జాక్సన్... ఎన్నో ఎవర్‌గ్రీన్ రోల్స్ ఉన్నాయి. అవన్నీ ఒక ఎత్తు... 20వ శతాబ్దంలో బ్రహ్మానందం చేసిన కామెడీ రోల్స్ మరో ఎత్తు. కేవలం ఆయన కామెడీ కొన్ని సినిమాలను విజయ తీరాలకు చేర్చిందంటే అతిశయోక్తి కాదు. ఆయన కామెడీ కిక్ వల్ల కొన్ని సూపర్ హిట్లు వచ్చాయి. స్టార్ హీరోలకు విజయాలు ఇచ్చిన ఘనత బ్రహ్మానందానిది. ఆ నవ్వు తెచ్చిన విజయాలు చాలానే ఉన్నాయి. బ్రహ్మానందం లేకుండా స్టార్ హీరోలు హిట్లు అందుకున్నారు. వాళ్ళ ఇమేజ్ వల్ల సూపర్ హిట్స్ అయిన సినిమాలు ఉన్నాయి. అయితే, ఈ కింద చెప్పిన సినిమాల్లో బ్రహ్మానందం బదులు మరొకరిని ఊహించుకోలేం. ఆ సినిమాల విజయాల్లో ఆయనకూ వాటా ఉంది.

## శ్రీను వైట్ల కామె'ఢీ'.. ఇన్వాల్వ్ చేస్తే హిట్టే!

'రావు గారూ... నన్ను ఇన్వాల్వ్ చేయకండి' – 'ఢీ'లో బ్రహ్మానందం సిగ్నేచర్ డైలాగ్. ఈ మాటను, ఆ సినిమాలో బ్రహ్మి కామెడీని అంత ఈజీగా మర్చిపోలేం. 'ఢీ' నుంచి మొదలు పెడితే... బ్రహ్మిని శ్రీను వైట్ల సినిమాలో ఇన్వాల్వ్ చేస్తే హిట్టనే స్థాయిలో వాళ్ళ కాంబినేషన్ ప్రేక్షకులను నవ్వించింది. 'ఢీ'కి ముందు 'వెంకీ'... తర్వాత 'రెడీ', 'కింగ్', 'నమో వెంకటేశాయ', 'దూకుడు', 'బాద్ షా' – ఇలా ప్రతి సినిమాలో కామెడీ పండింది. ముఖ్యంగా 'బాద్ షా'లో జయసూర్యగా ఆయన వినోద విశ్వరూపమే చూపించారు.

## కామెడీ 'కిక్'... సూపర్ హిట్!

'కిక్'లో మాస్ మహారాజా రవితేజ హీరో. ఆయనతో పాటు ఆ సినిమాలో మరో హీరో? బ్రహ్మానందం. రాజ్... హల్వా రాజ్... అంటూ రవితేజ, ఇలియానాతో కలిసి చేసిన కామెడీ యమా 'కిక్' ఇచ్చింది. సినిమాను సూపర్ హిట్ చేసింది. 'మీ పెద్దోళ్ళు ఉన్నారే...' అంటూ పెళ్ళి సంబంధానికి ఇలి యానా ఇంటికి వెళ్ళే సన్నివేశాన్ని ఎవరు మర్చిపోతారు!?




## బన్నీ 'రేసు గుర్రం'... కిల్ బిల్ పాండే వినోదం!

'రేసు గుర్రం' మరో పాతిక నిమిషాల్లో సినిమా ముగుస్తుందని అనుకుం టుండగా స్క్రీన్ మీదకు వస్తారు. అక్కడ నుంచి ఓ పావుగంట కామెడీతో పిచ్చె క్కించారు. నో లాజిక్స్, ఓన్లీ బ్రహ్మి మేజిక్ వర్కవుట్ అయ్యిందక్కడ! ప్రేక్ష కులకు ఫుల్ మీల్స్ తిన్న ఫీలింగ్ ఇస్తుంది. కిల్ బిల్ పాండే పాత్రలో బ్రహి చెలరేగుతుంటే... అలా చూస్తూ ఉండిపోతాం! శ్రీను వైట్ల తర్వాత స్టార్ హీరోల సినిమాల్లో బ్రహ్మిని ఆ స్థాయిలో వాడుకున్నది సురేందర్ రెడ్డి మాత్రమే అనుకుంట! 'కిక్' కూడా ఆయనదే.

## ఒరేయ్ చారీ... అదిగో = 'అదుర్స్' ఉంటుందిరా!

'ఒరేయ్ చారీ...' డైలాగ్ కంప్లీట్ చేయాల్సిన అవసరం లేదు. బ్రహ్మానందం మన కళ్ళ ముందు కనపడతారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్, ఆయన కలిసి 'అదుర్స్'లో చేసిన హంగామా అంతా ఇంతా కాదు మరి! నయనతారకు ఆయన లైన్ వేసే సన్నివేశాలుగానీ, ఆ తర్వాత హీరోను పట్టించాలని విలన్ వద్దకు వెళ్ళిన తర్వాత చేసిన నటన గానీ మహాద్భుతం! నవ్వుల అమృతం! 'అదుర్స్'తో పాటు వీవీ వినాయక్ తీసిన 'నాయక్', 'లక్ష్మీ' సినిమాల్లో బ్రహ్మి క్యారెక్టర్లు కూడా బావుంటాయి.

## మన్మథుడు.. నవ్వించాడు!

మాటలు తక్కువ... నవ్వులు ఎక్కువ – మాటల మాంత్రి కుడిగా పేరొందిన త్రివిక్రమ్ రచయి తగా, దర్శకుడిగా చేసిన సినిమాల్లో బ్రహ్మానందం క్యారె క్టర్స్ స్టైల్. నవ్వుల బ్రహ్మలో నటుడిని వాడుకుంటూ చిన్న మాటలతో చిరున వ్వులు




JAMBA LAKADI PAMABA- TELUGU FILM

తెప్పించారు. ఓసారి 'మన్మథుడు'లో ఎయిర్ పోర్టులో ఎస్కిలేటర్ దిగే సన్నివేశంలో 'మాకు అలా దిగాలని తెలియక మామూలుగా దిగిపోయాం' అని నాగార్జున చెప్పిన తర్వాత బ్రహ్మానందం ఇచ్చే ఎక్స్‌ప్రెషన్ ఒక్కసారి గుర్తు చేసుకోండి. అదొక్కటే కాదు... టీ తాగిన తర్వాత 'దే పెయిడ్ నో' అనడం కూడా! 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లేశ్వరి', 'అతడు', 'జల్సా', 'అత్తారింటికి దారేది' ఇలా చెబుతూ వెళితే త్రివిక్రమ్ సినిమాల్లో బ్రహ్మికి మంచి క్యారెక్టర్లు పడ్డాయి.


## అలనాటి నవ్వుల ముత్యాలు గుర్తున్నాయా..

చిత్రరంగంలో హాస్య చిత్రాలను 'కుటుంబ చిత్రాలు'గా పరిగణిస్తారు. అవి బాక్సాఫీస్ వద్ద అనూహ్యంగా రాణిస్తాయని ఊహించడంలో అర్థం లేదు. ఎంతగా అంటే, రొమాంటిక్ మరియు కామెడీ చిత్రాలు జనాదరణ చార్టులలో

3వ పేజీ తరువాయి...

సమానంగా ఉంటాయి. నేడు హాస్య చిత్రాలు ఎక్కువగా 'పలాయనవాద' స్వభా వం కలిగి ఉండగా, ఆనాటి నుండి కొన్ని పాత రత్నాలు తప్పుపట్టలేని కథాం శాలను కలిగి ఉన్నాయి. అయినప్పటికీ, నేటికీ మంచి హాస్య చిత్రాలు వచ్చినా.. పాత వాటితో ఇప్పటికే పోటీ పడటం లేదు.

1. బధాయి దో (2022)
2. డాక్టర్ జి (2022)
3. గోవింద నామ్ మేరా (2022)
4. జగ్ జగ్ జీయో (2022)




5. గుడ్ న్యూజ్ (2019)
6. బరేలీ కి బర్ఫీ
7. సింబా (2018)
8. భూల్ భులయ్యా (2007)
9. భూల్ భూలయ్యా 2 (2021)
10. ముబారకన్
11. అందాజ్ అప్నా అప్నా (1994)
12. గోల్ మాల్ (1979)
13. చుప్కే చుప్కే (1975)
14, 15. మున్నా భాయి 2 సినిమాలు
16. ఖుబ్సూరత్ (1980)
17. పదోసన్ (1968)
18. జానే భీ దో యారో (1983)
19. చష్మే బుద్దూర్ (1981)
20. త్రీ ఇడియట్స్ (2009)




21. చాచీ 420 (1997)
22 కాచి 420 (1997 )
23. బావర్చి (1972)
24. విక్కీ డోనర్ (2012)
25. నమక్ హలాల్ (1982)
26. బాంబే టు గోవా (1972)
27. అంగూర్ (1982)
28. తేరే బిన్ లాడెన్ (2010)
29. ఢిల్లీ (29. ఢిల్లీ)
30. ఆంఖేన్ (1993)
31. డుంకీ (2023)
32. తేరీ బాటన్ మే ఐసా ఉల్జా జియా (2024)
33. %వీ+- 2 (2023)






## గతేడాది ఫర్వాలేవు

టాలీవుడ్ లో 2023లో కొన్ని సిని మాలు హాస్యాభరి తంగా వచ్చాయి. కొంత మేరకు కామె డీతో మెప్పించారు. అలా దాదాపుగా 10 సినిమాలు కామెడీని పంచాయి. ఇలా కొన్ని చిత్రాల్లో టాప్? టెన్?లో 10 సిని మాలు నిలిచాయి.

1. బలగం
దర్శకుడు: వేణు యెల్దండి
నటీనటులు: కావ్య కళ్యాణ్‌రామ్, వేణు యెల్దండి, ప్రియదర్శి పులికొండ



2. రైటర్? పద్మభూషణ్
దర్శకుడు: షణ్ముఖ ప్రశాంత్
నటీనటులు: శ్రీ గౌరీ ప్రియ, టీనా శిల్పరాజ్, సుహాస్

3. హాస్టల్ హుడుగారు బేకగిద్దరే
దర్శకుడు: నితిన్ కృష్ణమూర్తి
నటీనటులు: దివ్య స్పందన, నితిన్ కృష్ణమూర్తి, రిషబ్ శెట్టి

4. మెమ్ ఫేమస్
దర్శకుడు: సుమంత్ ప్రభాస్
నటీనటులు: సుమంత్ ప్రభాస్, సిరి రాస్సీ, సారయ లక్ష్మణ్

5. ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు
దర్శకుడు: ఎస్వీ కృష్ణా రెడ్డి
నటీనటులు: మిర్నాళిని రవి, సయ్యద్ సోహెల్, రష్మీ గౌతమ్

6. డీడీ రిటర్న్స్
దర్శకుడు: ఎస్. ప్రేమ్ ఆనంద్
నటీనటులు: సురభి, సంతానం, మాసూమ్ శంకర్

7. ఆపలేని
దర్శకుడు: డైమండ్ రత్నబాబు
నటీనటులు: వీజే సన్నీ, విక్రమ్ ఆదిత్య, పోసాని కృష్ణ మురళి

8. భాగ్ సాలే
దర్శకుడు: ప్రణీత్ బ్రహ్మండపల్లి
నటీనటులు: నందిని రాయ్, నేహా సోలంకి, సింహా కోడూరి

9. ప్రేమ విమానం
దర్శకుడు: సంతోష్ కట
నటీనటులు: సాన్వే మేఘన, సంగీత్ శోభన్, వెన్నెల కిషోర్

10. పెళ్లి చేసుకుందాం
దర్శకుడు: రమేష్ తమిళమణి
నటీనటులు: ఇవానా, హరీష్ కళ్యాణ్, నదియా

## ఇప్పుడు కామెడీ కరువైంది

ఇటీవల తెలుగు చిత్రాల్లో కామెడీ మారిపోయింది. డబుల్? మీనింగ్? డైలా గులతో చెప్పే కామెడీ పంచ్?లు పేలడం లేదు. హస్యాభరిత చిత్రం అంటూ తెరకెక్కిస్తున్న సినిమాలన్నీ బాక్సాఫీసు దగ్గర బోసిపోతున్నాయి. ఫలితంగా సినిమాలకు ప్రేక్షకులు రావడం లేదు. ఇటీవల అల్లరి నరేష్? నవ్వుల చిత్రంగా తీసి.. చెప్పుకున్న ఆ ఒక్కటి అడక్కు ఫెయిల్యూర్? మూటగట్టు కున్నది. డీజే టిల్లు స్క్వేర్? కొంతమేరకు ఆకట్టుకున్నా.. ఆ తర్వాత మారిపో యింది. కామెడీ చిత్రాలు రాకపోవడంతో.. కుటుంబ చిత్రాలు కూడా కరువయ్యాయి.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 31 మే 2024

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు

## ఓటీటీ మజా

ఐపీఎల్ ఫీవర్ ముగిసింది. సార్వత్రిక ఎన్నికలు కూడా తుది దశకు చేరుకుంటున్నాయి. దీంతో క్రమంగా పేరున్న హీరోల సినిమాలు థియేటర్లలోకి అడుగుపెడుతున్నాయి. అలా ఈ వారం మూడు క్రేజీ సినిమాలు సిల్వర్ స్క్రీన్ పై దర్శనమివ్వనున్నాయి. విశ్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదారి', ఆనంద్ దేవర కొండ 'గం గం గణేశా', కార్తికేయ 'భజే వాయు వేగం' సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఇక ఓటీటీలో కూడా సుమారు 20 వరకు సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు రానున్నాయి. ఇందులో పెద్దగా తెలుగు సినిమాలేవీ లేవు. అయితే వారం మధ్యలో కొన్ని సినిమాలు అనూహ్యంగా, ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా స్ట్రీమింగ్ కు రావొచ్చు. వీటితో పాటు హిందీ పంచాయతీ వెబ్ సిరీస్, వీర్ సావర్కర్ సినిమాలు కాస్త ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అలాగే కొన్ని ఇంగ్లిష్ సినిమాలు కూడా స్ట్రీమింగ్ కు రానున్నాయి.

ఓటీటీలో సుమారు 20 వరకు సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు రానున్నాయి. వీటితో పాటు హిందీ పంచాయతీ వెబ్ సిరీస్, వీర్ సావర్కర్ సినిమాలు కాస్త ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ఈవారం థియేటర్లలో చిన్న సినిమాల సందడి స్టార్ట్ కానుంది. మొన్నటివరకు అసలైన ఎంటర్టైన్మెంట్ కోసం వెయిట్ చేసిన మూవీ లవర్స్ కోసం ఈసారి యంగ్ హీరోస్ రెడీ అయ్యారు. చాలా రోజులుగా సైలెంట్ అయిన థియేటర్లలో ఇప్పుడు మూడు సినిమాలు విడుదల కాబోతున్నాయి.

ఇటీవల హిందీలో సూపర్ హిట్ అయిన రెండు చిత్రాలపైనే ఇప్పుడు అందరి ఫోకస్ ఉంది. అవే పంచాయత్, వీర్ సావర్కర్. ఇటీవల థియేటర్లలో విడుదలైన ఈ రెండు సినిమాలు భారీ విజయాన్ని అందుకున్నాయి. భారీ తారాగణం లేకపోయినా సరికొత్త కంటెంట్?తో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక వీటితోపాటు తెలుగు, తమిళం, హిందీ భాషలలోని పలు సినిమాలు విడుదలవుతున్నాయి.

**ఈ వారం వివిధ ఓటీటీల్లో స్ట్రీమింగ్ కు రాబోతున్న సినిమాల లిస్ట్**

**నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కు రానున్న సినిమాలు, సిరీస్ లివే..**

ది లైఫ్ యూ వాంటెడ్ (ఇటాలియన్ వెబ్ సిరీస్)- మే 29

'ఇంకా నేరం రుజువు కాలేదు'.. హేమకు మద్దతు ప్రకటించిన మంచు విష్ణు

ఎరిక్ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్)- మే 30

గీక్ గర్ల్ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్)- మే 30

ఏ పార్ట్ ఆఫ్ యూ (స్వీడిష్ మూవీ)- మే 31

రైజింగ్ వాయిసెస్ (స్పానిష్ వెబ్ సిరీస్)- మే 31

లంబర్ జాక్ ది మాన్‌స్టర్ (జపనీస్ మూవీ)- జూన్ 1

**అమెజాన్ ప్రైమ్ వీడియోలో**

పంచాయత్ సీజన్ 3 (హిందీ సిరీస్) మే28

**డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో**

కామ్డేన్ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్)- మే 29

ది ఫస్ట్ ఒమన్ (ఇంగ్లిష్ హారర్ సినిమా)- మే 30

ఉప్పు పులి కారమ్ (తమిళ వెబ్ సిరీస్)- మే 30

జిమ్ హెన్సన్ ఐడియా మ్యాన్ (ఇంగ్లిష్ సినిమా)- మే 31

**జియో సినిమా**

ఇల్లీగల్ సీజన్ 3 (హిందీ వెబ్ సిరీస్)- మే 29

దేద్ బిగా జమీన్ (హిందీ సినిమా)- మే 31

లా అండ్ ఆర్డర్ టొరంటో (ఇంగ్లిష్ వెబ్ సిరీస్)- మే 31

ది లాస్ట్ రెఫిల్ మ్యాన్ (ఇంగ్లిష్ సినిమా)- మే 31

ఏలీన్ (ఇంగ్లిష్ చిత్రం)- జూన్ 1


**జీ5 ఓటీటీలో..**

స్వాతంత్ర్య వీర్ సావర్కర్ (హిందీ సినిమా ) మే 28

హౌస్ ఆఫ్ లైస్ (హిందీ వెబ్ సిరీస్) మే 31

**సైనా ప్లే**

పొంబలై ఒరుమై (మలయాళ సినిమా) మే 31






## 240 దేశాలల్లో కృష్ణమ్మ

వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ నటించిన తాజా రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామా చిత్రం 'కృష్ణమ్మ'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ కొమ్మలపాటి ఈ చిత్రాన్ని నిర్మించగా.. వి.వి.గోపాలకృష్ణ తెరకెక్కించారు. కృష్ణ బూరుగుల, లక్ష్మణ్ మీసాల, నంద గోపాల్, హరి బాబు కీలక పాత్రల్లో నటించారు. థియేటర్లలో విడుదలైన వారం రోజులకే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చిన ఆశ్చర్య పరిచిన ఈ సినిమా ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ లో 240కు పైగా దేశాలలో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది.

కృష్ణా నది ఒడ్డున విజయవాడ పట్టణంలో ముగ్గురు అనాథలు శివ(కృష్ణ), భద్ర (సత్యదేవ్), కోటి (లక్ష్మణ్ మీసాల) పెరిగి పెద్దవుతారు. వీరి మధ్య చక్కటి అనుబంధం ఉంటుంది. సాఫీగా సాగిపోతున్న వీరి జీవితాల్లో ఓ ఘటన కారణంగా అనుకోని సమస్యలు ఎదురవుతాయి. జీవితాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటాయి. చిన్నతనంలో జైలుకి వెళ్లిన శివ, అక్కడి నుంచి వచ్చాక నిజాయతీగా జీవితాన్ని వెల్లదీయాలనుకుంటాడు. ముగ్గురి స్నేహితుల్లో భద్ర, కోటిలకు డబ్బులు అవసరం అవుతాయి. దాంతో వాళ్లు గంజాయి స్మగ్లింగ్ చేయాలనుకుని పోలీసులకు చిక్కుతారు. అదే సమయంలో ఓ ప్రమాదకరమైన పని చేయటానికి సిద్ధమవుతారు. దీని కారణంగా వాళ్ల జీవితాల్లో ఊహించని ఘటనలు ఎదురవుతాయి. ఆ పర్యావసానాలను వాళ్లు ఎలా ఎదుర్కొన్నారు.. చివరకు ఏమైందనేదే కృష్ణమ్మ సినిమా. మే నెలలో థియేటర్స్‌లో విడుదలైన 'కృష్ణమ్మ' చిత్రానికి అభిమానులతో పాటు విమర్శకుల ప్రశంసలను అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇండియా సహా 240కి పైగా దేశాల్లో సినిమా ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉంది.

కృష్ణా నది ఒడ్డున విజయవాడ పట్టణంలో ముగ్గురు అనాథలు శివ(కృష్ణ), భద్ర (సత్యదేవ్), కోటి (లక్ష్మణ్ మీసాల) పెరిగి పెద్దవుతారు. వీరి మధ్య చక్కటి అనుబంధం ఉంటుంది. సాఫీగా సాగిపోతున్న వీరి జీవితాల్లో ఓ ఘటన కార ణంగా అనుకోని సమస్యలు ఎదురవుతాయి. జీవితాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటాయి. చిన్నతనంలో జైలుకి వెళ్లిన శివ, అక్కడి నుంచి వచ్చాక నిజాయతీగా జీవితాన్ని వెల్లదీయాలనుకుంటాడు.

# చిత్రం వెనక విచిత్రాలు






**నారదుడి పాత్ర ఆ రోజుల్లో సెన్సేషన్**

**నారదుడి వేషానికి ఎలా ఎంపిక అయిన ఆమె ఎవరు? ఒక నటికి సూట్ అయ్యేలా నాటి దర్శకుడు నారదుడి వేషాన్ని ఎలా మార్చారు?**


**ఈ ఫీచర్ ఫోటోని గమనించండి. ఫోటోలో ఉన్న దెవరు? అంత సులభంగా అంతా గుర్తు పట్ట లేరు. సినిమా చరిత్రను గమనిస్తూ వస్తున్న వాళ్లు మాత్రమే గుర్తుపట్టగలరు. చూస్తూనే ఇది నారుదుడి వేషం అని కొందరు గుర్తుపట్టొచ్చు. మరి ఆ పాత్ర ధరించిన యాక్టర్ ఎవరు? ఈ ఫోటో వెనక పెద్ద చరిత్ర ఉంది. అది తెలుగు వెండితెర చరిత్ర 'స్వర్ణ యుగం'లో ఒక అధ్యాయానికి సంబంధించింది.**

కొన్ని సినిమాల నిర్మాణం సంవత్సరాలు తీసుకుంటూంటుంది. అపుడు సినిమా కథ కంటే చిత్ర నిర్మాణ కథ ఆసక్తిగా ఉంటుంది. ఈ ఫోటో వెనక అలాంటి ఆసక్తి కరమయిన చిత్ర నిర్మాణ కథ ఉంది.

ఫోటోలో నారదుడి వేషం వేసింది ప్రఖ్యాత కర్నాటక సంగీత విద్వాంసురాలు ఎం ఎస్ సుబ్బులక్ష్మి. అదొక విశేషం. ఎందుకంటే, అంతకు ముందు ఒక మహిళ నారుదుడి వేషం వేయడం ఎపుడూ జరగలేదు. ఇదే మొదటి సారి. ఈ చిత్రం పేరు 'సావిత్రి'. 1941లో చిత్రం నిర్మాణమయింది. ఇంతకంటే మరొక విశేషమేమిటంటే ఈ చిత్ర దర్శకుడు తెలుగు వాళ్ళంతా మర్చిపోయిన ఒక నాటి తెలుగు మహానటుడు వైవి రావు. పూర్తి పేరు ఎర్రగుడిపాటి వరదారావు. రావుగారు మహానటుడే కాదు, ఆల్ రౌండర్. నటుడు, దర్శకుడు, ఎడిటర్, డిజైనర్... చిత్ర నిర్మాణంలో ఆయన ముద్ర లేని రంగం లేదు.

1940 దశకంలో ఆయన సూపర్ స్టార్. దర్శకుడు కూడా. తెలుగు, హిందీ, తమిళం, కన్నడలలో సినిమాలు తీసిన తొలిదర్శకుడు ఆయనే. ఆయన చాలా రంగాలలో ఆధ్యుడు.

వైవిరావు తమిళలో 'సావిత్రి' తీయాలనుకున్నారు. నటుల ఎంపిక మొదల యింది. సావిత్రి పాత్రకు నాటి మరాఠీ, హిందీ నటి శాంతా అప్టే అంగీకరించారు. అప్పటికి ఆమె పాపులర్ స్టార్. శాంతారామ్ ' దునియా నా మానే'తో ఆమె సెలెబ్రిటీ అయింది. అయినా సరే, ఇటు వైపు దర్శకుడు కూడా సెలెబ్రిటీయే కాబట్టి ఆమె తమిళ చిత్రంలో నటించేందుకు అంగీకరించారు.



అయితే, ఇక్కడొ చిక్కువచ్చింది. ఆమెకు తమిళం రాదు. డబ్బింగ్‌కు ఒప్పు కోలేదు. తమిళంలోనే మాట్లాడతానని పట్టుబట్టింది. దీనితో చిత్రనిర్మాణాన్ని ఆమె తమిళం నేర్చుకునే దాకా వాయిదావేయాల్సి వచ్చింది. సాధారణంగా వైవి రావు రెండునెలల్లో సినిమా తీసేస్తారు. అలాంటిది కేవలం హీరోయిన భాష నేర్చుకునేందుకు ఒక ఏడాది చిత్ర నిర్మాణాన్ని ఆపేశారు. ఆరోజులో ఆమె పుణేలో ఉండేవారు. అపుడు ఆమెకు తమిళం నేర్పించేందుకు వడివేలు నాయకర్ అనే డైలాగ్ రైటర్‌ని, మద్రాసు మైలాపూర్‌కు చెందిన మరొక మహిళను ట్యూటర్లుగె పెట్టారు. ఈ మహిళ వివాహమయ్యాక పుణేలో స్థిరప డింది. ట్యూషన్ ఈ మహిళా ట్యూటర్ ఇంట్లో సాగేది. దీనికోసం సూపర్ స్టార్ శాంత పనిమనిషిలాగా మారువేషం వేసుకుని దొడ్డి వాకిట నుంచి ఇంట్లో ప్రవేశించేది. ఇలా ఒక ఏడాది పాటు కష్టపడి ఆమె తమిళం నేర్చుకు న్నారు. ఆమె తమిళ భాష మాట్లాడటం మొదలు పెట్టాక చిత్ర నిర్మాణం పున: ప్రారంభమయింది.

నారుదుడి పాత్రకు వైవి రావు ఎంఎస్ సుబ్బులక్ష్మిని ఎంపిక చేశారు. ఆమె మొదటి సారి పురుష పాత్ర వేస్తున్నారు. ఇక్కడ రెండు సమస్యలొచ్చాయి. ఒకటి నారదుడు రుషి కాబట్టి నడుము పైన వస్త్ర ధారణ ఉండదు. ఒక పూల మాల వేసుకుని ఉంటాడు. నాటకాలలో సినిమాలలో ఇలాంటి నారదుడు ప్రేక్షకులకు పరిచయం. ఇది పురుషులకయితే ఒకె. మరి, ఎం ఎస్ సుబ్బులక్ష్మి మహిళ, ఇది ఎలా సాధ్యం? అందుకే మన వైవి రావు పూర్తి ఫ్రీడమ్ తీసుకు న్నారు. నిండా వస్త్రధారణతో ఉన్న నారదుని ప్రవేశపెట్టారు. ఇలాంటి ఫుల్ డ్రెస్ నారదుడు కనిపించడం ఇదే మొదటి సారి, ఆఖరు సారి కూడా.

మరొక సమస్య వచ్చింది. అది నారుదుడి వీణతో. వీణ చాలా బరువు ఉం టుంది. అది ఎంఎస్ మోయడం కష్టమవుతుంది. అందుకే మన రావుగారు మరొక ప్రయోగం చేసి వీణ బదులు తంబూర అందించారు. ఎందుకలా చేశారు. దీని వెనక మరొక కథ ఉంది.



నారదుడు ఆకాశంలో అలవోకగా నడుస్తూ వస్తుంటాడు. నారదుడిని ఆకాశంలో ఎలా చూపించాలి. ఆ రోజులో టెక్నాలజీ ఇపుడున్నంత లేదు. డబుల్ ప్రింటింగ్ అప్పటికింకా రాలేదు. అందువల్ల ఒక గోడకట్టారు. నారదుడు ఈ గోడ మీద నడుస్తూ పోతున్నపుడు చాలా కింది భాగంలో కెమెరా పెట్టి నారదుడు ఆకాశంలో కనిపించేలా షూట్ చేయాలి. ఇలా బరువైన వీణ మోస్తూ ఎం ఎస్ సుబ్బులక్ష్మి గోడ మీద బ్యాలెన్స్ తప్పకుండ నడవడం కష్టం కాబట్టి వీణ కు బదులు తేలికగా ఉండే తంబూరా అందించారు.

అసలు కర్నాటక సంగీత గాయకురాలైన ఎంఎస్‌ని నారదుడి పాత్రకు ఎందుకు ఎంపిక చేశారు? దీని వెనక వైవి రావు దూరాలోచన ఉంది. ఆ రోజుల్లో యాక్టర్లంతా సొంతంగా పాడుకునే వారు. అంతేకాదు, చిత్రాలన్నీ కూడా సంగీత ప్రధానంగా ఉండేవి. ఇందులో నారదుడికి చాలా పాటలు న్నాయి. వీటికి సుబ్బలక్ష్మి అయితే పాటలు హిట్ అవుతాయని వైవి రావు భావించారు. ఆమెను ఒప్పించారు. ఈ సినిమాలో 18 పాటలు న్నాయి. వాటిని పాపానాశం శివన్ రాశారు. మొత్తానికి సావిత్రి చిత్రం తయారయింది. నిర్మాణమంతా కలకత్తా లోని న్యూ థియేటర్ స్టూడియోలో జరిగింది. ఆ రోజుల్లో మద్రాసులో స్టూడియోలు లేవు. స్టూడియోలు కావాలంటే కోల్లాపూర్ లేదా కలకత్తా వెళ్లాల్సిందే. ఈ సిని మాలో సావిత్రి చెలికత్తెల్లో ఒకరి పేరు వి. ఎన్ జానకి. తర్వాత ఆమె ఎంజి రామచంద్రన్ భార్య అయ్యారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా కొన్నాళ్లు పని చేశారు.

ఇప్పటిలాగానే ఆ రోజుల్లో చిత్ర నిర్మాణ వార్తలని కూడా తెగ చదివేవారు, చర్చించుకునే వారు. వైవిరావు నారదుడి పాత్రకు ఎంఎస్ సబ్బులక్ష్మిని ఎంపిక చేశారనే వార్త వైరలయ్యింది. కొద్ది రోజుల పాటు ఎక్కడ చూసినా అదే చర్చ సాగింది.

ఈ చిత్రం సెప్టెంబర్ 4,1941 లో విడుదలయింది. అంతా అనుకున్నట్లే నారదుడి పాత్రలో ఎంఎస్ పాడిన కీర్తనలు సూపర్ హిట్ అయ్యాయి. సంగీత ప్రియులు ఇప్పటికీ వాటిని విని తరిస్తుంటారు. అయితే, సినిమా విజయవంతంకాలేదు. చిత్రంలో సంత్యవంతుడిగా వైవి రావే నటించారు. అన్నట్లు మరొక విషయం, సావిత్రి చిత్రంలో ఎంఎస్ సుబ్బులక్ష్మికి వచ్చిన పారితోషికంతోనే ఆమె భర్త సదాశివన్ కల్కి తమిళ పత్రిక స్థాపించారని చెబుతారు.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి"



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన యువ అందాల తార నేహా శెట్టి.. చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**మీరు పోషించిన బుజ్జి పాత్ర గురించి చెప్పండి?**

బుజ్జి అనేది 90లలో ధనవంతుల కుటుంబానికి చెందిన పల్లెటూరి అమ్మాయి పాత్ర. అందంగా కనిపిస్తూనే, ధృడంగా ఉండే పాత్ర ఇది. ట్రైలర్ లో గమనిస్తే మిగతా పాత్రలతో పోలిస్తే బుజ్జి పాత్ర భిన్నంగా ఉంటుంది. ట్రైలర్‌లో మీకు అందంగా, సౌమ్యంగా కనిపిస్తుంది. కానీ చాలా శక్తిగల మహిళ పాత్ర ఇది. సినిమాలో ఈ పాత్రకి సంబంధించి ఆశ్చర్యకర విషయాలు ఉంటాయి. బుజ్జి అనేది సినిమాలో బలమైన పాత్రలలో ఒకటి. ఒకమ్మాయిలో ఎన్ని భావోద్వేగాలు ఉంటాయో అవన్నీ ఇందులో చూడొచ్చు.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

స్క్రిప్ట్ భిన్నంగా ఉంటుంది. ఒక కుటుంబ ప్రయాణం ఉంటుంది. 90 లలో రత్న అనే పాత్రతో పాటు రత్న మాల, బుజ్జి పాత్రల చుట్టూ కథ తిరుగుతుంది. ఇది ఒక జీవిత కథ. ప్రచార చిత్రాలు చూసి యాక్షన్ మాత్రమే ఎక్కువ ఉంటుంది అనుకోవద్దు. రొమాన్స్, కామెడీ, డ్రామా అన్నీ ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా సినిమా ఉంటుంది.

**90లలో జరిగిన కథ అంటున్నారు. బుజ్జి పాత్ర కోసం మీరు ఎలాంటి హోంవర్క్ చేశారు?**

డైరెక్టర్‌గారు నాకు శోభనగారిని రిఫరెన్స్‌గా చూపించారు. చీరకట్టు, జుట్టు, కళ్ళ కాటుక ఇలా ప్రతి దాని మీద ఎంతో శ్రద్ధ పెట్టాము. 90ల నాటికి తగ్గట్టుగా నా ఆహార్యాన్ని మార్చుకోవడమే కాకుండా.. అప్పటి నటీమణుల అభినయం ఎలా ఉండేదో తెలుసుకొని, దానికి తగ్గట్టుగా హావభావాలు పలికించాను. నేను ఇప్పటివరకు ఎక్కువగా మోడ్రన్ పాత్రలే చేశాను. కానీ బుజ్జి పాత్ర అలా కాదు. అందుకే దానికి తగ్గట్టుగా హోంవర్క్ చేశాను. అయితే యాస విషయంలో మాత్రం నేను ఎటువంటి హోంవర్క్ చేయలేదు. ఎందుకంటే బుజ్జి అనేది ధనవంతుల అమ్మాయి పాత్ర కాబట్టి.. రత్న పాత్రలాగా మాటల్లో పెద్దగా యాస ఉండదు. పైగా మాటల కంటే ఎక్కువగా కళ్ళతోనే భావాలను పలికించే పాత్ర ఇది. ఈ బుజ్జి పాత్ర నాకు ఎంతగానో పేరు తెచ్చి పెడుతుంది.

**విశ్వక్ సేన్ గురించి?**

విశ్వక్ సేన్ తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. తీవ్ర ఎండలో కూడా షూట్ చేశాడు. మేము మంచి స్నేహితులయ్యాం. అందుకే ఎటువంటి సన్నివేశాల చిత్రీకరణలోనూ మేము ఇబ్బంది పడలేదు.

**అంజలి గారి గురించి చెప్పండి?**

మా కాంబినేషన్ లో ఎక్కువగా సన్నివేశాలు లేవు. కానీ ఆమె గురించి చెప్పాలంటే మాత్రం.. నిజ జీవితంలో చాలా సరదాగా ఉంటారు. సెట్ అందరితో మాట్లాడుతూ ఎప్పుడూ నవ్వుతూ ఉంటారు. విషాద సన్నివేశాల చిత్రీకరణ సమయంలో నేను మౌనంగా కూర్చుంటాను. కానీ ఆమె అలా కాదు. అప్పటివరకు నవ్వుతూ ఉండి, టేక్ కి వెళ్ళగానే పాత్రకి తగ్గట్టుగా మారిపోతారు. అనుభవం గల నటిగా అంజలి గారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు.

**షూటింగ్ సమయంలో ఎలాంటి ఛాలెంజ్ లు ఎదుర్కొన్నారు?**

వేసవి నుంచి వేసవి వరకు ఏడాది పాటు ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. అధిక ఎండ వల్ల ఇబ్బంది పడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ఒకసారి రాజమండ్రిలో షూట్ చేస్తున్న సమయంలో నేను లేను కానీ.. అప్పుడు అక్కడ ఎండలకి మా చిత్ర బృందంలోని పలువురికి వడదెబ్బ కూడా తగిలింది.

**షూటింగ్ సమయంలో స్వీట్ మెమోరీస్ గురించి చెప్పండి?**

స్వీట్ మెమోరీస్ చాలా ఉన్నాయి. గోదావరి పరిసరాల్లో షూటింగ్ చేసేటప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. రాజ మండ్రి ప్రజలు చాలా స్వీట్ పీపుల్. మమ్మల్ని చాలా బాగా చూసుకునేవారు. అలాగే ఫుడ్ కూడా చాలా బాగుండేది.



**మిమ్మల్ని చూస్తే అందరికీ డీజే టిల్లులో మీరు పోషించిన రాధిక పాత్రనే గుర్తుకొస్తుంది. అందరూ మిమ్మల్ని అలా రాధిక అని పిలుస్తుంటే ఏమనిపిస్తుంది?**

మనం పోషించిన పాత్ర పేరుతో మనల్ని పిలవడం అనేది.. ఏ నటులకైనా గొప్ప ప్రశంస. పోలిక అని కాదు కానీ.. షారుఖ్ ఖాన్ గారిని బాద్షా అని పిలుస్తారు. నేను కెరీర్ ప్రారంభంలోనే అలా రాధిక అని పేరు తెచ్చుకో వడం సంతోషంగా ఉంది. ప్రేక్షకుల హృదయాల్లో ఆ పాత్ర అంతటి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అందుకే వాళ్ళు అభిమానంలో రాధిక అని పిలుస్తున్నారు. దానిని గౌరవంగానే భావిస్తున్నాను.

**ఇప్పుడు వాన పాటలంటే మీరే గుర్తుకొస్తున్నారు. దీనిపై మీ అభిప్రాయం?**

అప్పట్లో వాన పాటలంటే శ్రీదేవి గారు గుర్తుకొచ్చే వారు. అంత గొప్ప నటిలా.. ఇప్పుడు నాకు ఎక్కువ వాన పాటల్లో కనిపించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను.

**గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అంటే గ్యాంగ్ ల మధ్య గొడవలు ఉంటాయి కదా. మరి మధ్యలో కథానాయికల పాత్రలు ఎలా ఉండబోతున్నాయి?**

అది మీరు సినిమా చూసి తెలుసుకోవాలి (నవ్వుతూ). ఎంత గ్యాంగ్‌లు, గొడవలు ఉన్నా.. వాళ్ల జీవితాల్లో కూడా ప్రేమ కథలు ఉంటాయి కదా. అవి ఎలా ఉంటాయి అనేది మీకు సినిమా చూశాక అర్థమవుతుంది.

**సితార ఎంటర్టైన్మెంట్స్ గురించి?**

సితార సంస్థ అనేది ఇల్లు లాంటిది. వారి ప్రొడక్షన్ లో సినిమా చేయడం సంతోషంగా ఉంది. మునుముందు సితారలో మరిన్ని సినిమాలు చేసే అవకాశం రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



**దర్శకుడు కృష్ణ చైతన్య గురించి?**

కృష్ణ చైతన్యగారు చాలా నెమ్మదిగా మాట్లాడతారు. చాలా మంచి మనిషి. ఆయన ఈ కథ రాసిన విధానంగానీ, దానిని తెరకెక్కిం చిన విధానం గానీ అద్భుతం.

**ఈ సినిమాలో మీ పాత్రకి ప్రాధాన్యత ఏ మేరకు ఉంటుంది...?**

విశ్వక్ 50 శాతం, అంజలిగారు 25 శాతం, నా పాత్ర 25 శాతం ఉంటుంది(నవ్వుతూ). సినిమాలో అన్ని పాత్రలకు ప్రాధాన్యత ఉం టుంది. అన్ని పాత్రలు చివరివరకు ఉంటాయి.

**తదుపరి చిత్రాల గురించి?**

బెల్లంకొండ శ్రీనివాస్‌తో ఒక సినిమా చేయ బోతున్నాను. త్వరలోనే ప్రారంభమవుతుంది.

# పెళ్లి చేసుకుని..పిల్లల్ని కంటేనే అవకాశాలా?



ఇప్పుడు పెళ్లిచేసుకుని, పిల్లల్ని కంటేనే అవకాశాలు వస్తాయా? అన్నంతగా బాలీవుడ్ టూ టాలీవుడ్ లో వచ్చిన మార్పును గమనించవచ్చు. ఒకప్పుడు సినీ మార్కెట్ లో పెళ్లికాని భామలకుండే డిమాండ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోయిన్ అవ్వాలంటే కచ్చితంగా పెళ్లి కాకూడదు..పిల్లల్ని కనకూడదు అనే రూల్ లేకపోయినా అదే రూల్ పాటించి హీరోయిన్లు అయ్యే వారు. పెళ్లి చేసుకుంటే హీరోయిన్ అవకాశాలు రావనే బెంగ భయంతో! సినిమాలపై మోజు ఉన్నంత కాలం వివాహానికి దూరంగా ఉండేవారు. 35 ఏళ్లు వచ్చిన తర్వాత రిటైర్మెంట్ ఇచ్చి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యేవారు.

కార్తికేయ కానీ ఇప్పుడు సన్నివేశం అందుకు రివర్స్‌లో కనిపిస్తుంది. ఇప్పుడు పెళ్లిచేసుకుని, పిల్లల్ని కంటేనే అవకాశాలు వస్తాయా? అన్నంతగా బాలీవుడ్ టూ టాలీవుడ్‌లో వచ్చిన మార్పును గమనించవచ్చు. ప్రస్తుత సినారేలో పెళ్లి కాని భామల కంటే పెళ్లైన భామ లకే ఎక్కువగా డిమాండ్ ఉంది. ఇంకా చెప్పాలంటే పెళ్లైన భామల నుంచి పెళ్లికాని భామలు పోటీని తట్టుకోలేకపోతున్నట్లే సన్నివేశం కనిపిస్తుంది. ఈ ఐదారేళ్లలో ఎంతో మంది కొత్త భామలు దిగుమతి అయ్యారు. కానీ పెళ్లైన భామల ఫాలోయింగ్‌ని మాత్రం ఇంతవరకూ అందుకుని ఓ రేంజ్‌కి వెళ్లిన పెళ్లికాని హీరోయిన్ పేరు ఒక్కటి కూడా కనిపించదు. తుపాకుల మోత సీనియర్ భామల్లో కరీనా కపూర్ ఇద్దరు పిల్లల తల్లైనా బాలీవుడ్‌ని దున్నేస్తుంది. రాణీ ముఖర్జీ లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతో దూసుకుపోతుంది. అలియాభట్ పెళ్లైన ఏడాదే తల్లి అయింది. అయినా అవకాశాలు ఇంటి ముందు క్యూ కడుతున్నాయి. కాజల్ అగర్వాల్ కూడా తల్లి అయింది. సీనియర్ హీరోలంతా ఆమె డేట్ల కోసం ఎదురు చూడాల్సిన సన్నివేశం కనిపిస్తుంది. కత్రినా కైఫ్..దీపికా పదుకొణే త్వరలో తల్లి కాబోతున్నారు. సమంత, నయనతార, కియారా అద్వాణీ, పరిణితి చోప్రా కూడా వివాహితులే. వీళ్లంతా నటీమణులుగా ఎంతో బిజీగా ఉన్నారు. కొత్త అవకాశాలన్నీ వీళ్ల కొంగిట్లోనే ముడి వేసుకున్నట్లు వీళ్ల చుట్టూనే కనిపిస్తున్నాయి. ఇలా పెళ్లైన వారు..పిల్లల్ని కన్న వారికే ఎక్కువగా అవకాశాలు వస్తున్నాయి. వీళ్ల పోటీని పెళ్లికాని భామలు తట్టుకోవడం కష్టంగానే కనిపిస్తుంది. పెళ్లైన భామల దూకుడు చూసి పెళ్లి చేసుకుని సినిమాల్లోకి రావడం బెటరా? అన్న ఆలోచన సైతం నవతరం భామల్లో మెదులుతుంది.

టాలీవుడ్ లో ఎంతో మంది నటులు హీరోలుగా పరిచయం అయ్యారు. వారిలో కొంతమంది మాత్రమే స్టార్స్ గా ఎదిగారు. అయితే కొంతమంది హీరోలు కెరియర్ ఆరంభంలో వరుస సక్సెస్ లు అందుకొని తరువాత వెనుకబడిన సందర్భాలు ఉన్నాయి. అయితే హీరోగా కెరియర్ ఆరంభంలోనే హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న నటీనటులు చూసుకుంటే ముందుగా ఉదయ్ కిరణ్ కనిపిస్తాడు. అతను చిత్రం మూవీతో హీరోగా పరిచయం అయ్యాడు. ఆ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. తరువాత నువ్వునేను, మనసంతా నువ్వే సినిమాలు కూడా ఉదయ్ కిరణ్ ఖాతాలో బ్లాక్ బస్టర్ హిట్స్ గా చేరాయి. ఈ మూడు సినిమాలు అతన్ని స్టార్ ని చేశాయి. నాలుగో మూవీగా చేసిన కలుసుకోవాలని ఏవరేజ్ అయ్యింది. అయితే తరువాత ఆశించిన స్థాయిలో ఉదయ్ కిరణ్ కి సక్సెస్ లు రాలేదు. ఉదయ్ కిరణ్ కెరియర్ ఎలా నడిచింది. ఎలా మరణించాడు అనేది అందరికి తెలిసిందే. నెక్స్ట్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వరుసగా హ్యాట్రిక్ హిట్స్ అందుకున్నాడు.

## ఆరంభంలోనే హ్యాట్రిక్



గంగోత్రి మూవీతో హీరోగా పరిచయం అయిన అల్లు అర్జున్ తరువాత ఆర్య, బన్నీ సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్ విజయాలు సొంతం చేసుకున్నాడు. ఈ మూడు సినిమాలు అతని ఇమేజ్ ని అమాంతం పెంచేశాయి. తరువాత అతని నుంచి వచ్చిన హ్యాపీ ఏవరేజ్ టాక్ తెచ్చుకుంది. మళ్ళీ వెంటనే దేశముదురు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్నారు. చాలా కాలం తర్వాత యంగ్ హీరో రాజ్ తరుణ్ వరుసగా మూడు సినిమాలతో సక్సెస్ లు సొంతం చేసుకున్నాడు. ఉయ్యాల జంపాల, సినిమా చూపిస్త మామ, కుమారి 21ఎఫ్ చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ దక్కించుకున్నాడు. అతని కెరియర్ లో కూడా నాలుగో మూవీ ఏవరేజ్ గానే నిలవడం విశేషం. ఈ ముగ్గురు స్టార్స్ కూడా వరుసగా నాలుగు విజయాలు కెరియర్ ఆరంభంలో సొంతం చేసుకోలేకపోయారు. ఇప్పుడు మరో యంగ్ హీరో కూడా వీరి జాబితాలో చేరాడు. నవీన్ పొలిశెట్టి ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ మూవీతో హీరోగా పరిచయం అయ్యాడు. నెక్స్ట్ జాతిరత్నాలు సినిమాతో సెకండ్ సక్సెస్ అందుకున్నాడు. రీసెంట్ గా అనుష్కతో కలిసి చేసిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సూపర్ హిట్ అయ్యింది. దీంతో హ్యాట్రిక్ సక్సెస్ లు అందుకున్న నాలుగో హీరోగా నవీన్ నిలిచాడు. ఇతను 4వ మూవీ ఏంటనేది ప్రస్తుతానికి క్లారిటీ లేదు. నవీన్ నాలుగో చిత్రంతో హిట్ కొడితే మిగిలిన హీరోలు సాధించలేని ఫీట్ ని టాలీవుడ్ లో అందుకున్నవాడు అవుతాడు.

## జయసుధ భక్తుడ్ని

ఈ మధ్యకాలంలో ఇతర భాష చిత్రాలు తెలుగులో రిలీజ్ అయ్యి సాలిడ్ సక్సెస్ అందుకుంటున్నాయి. మంచి కథ, కథనాలు ఉన్న మూవీస్ కి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. అందుకే క్యాస్టింగ్ ఎవరైనా మూవీస్ ని సూపర్ హిట్ చేస్తున్నారు. ఆలా ఇప్పటి వరకు తెలుగులో ఇతర భాషల నుంచి డబ్బింగ్ అయ్యి బ్లాక్ బస్టర్ హిట్ అయిన మూవీస్ చాలా ఉన్నాయి. సౌత్ ఇండియన్ సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమాలకి తెలుగులో మంచి మార్కెట్ ఉంది. అలాగే కమల్ హాసన్, సూర్య, విక్రమ్, కార్తీ లాంటి స్టార్స్ తెలుగులో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. మలయాళం నుంచి మోహన్ లాల్ కూడా టాలీవుడ్ లో మన్యం పులి సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకున్నారు. అయితే ఇప్పటి వరకు రిలీజ్ అయిన తెలుగు డబ్బింగ్ సినిమాలలో అత్యధిక ప్రాఫిట్ అందుకున్న మూవీస్ మాత్రం తక్కువగానే ఉన్నాయి. వాటిలో మొదటి స్థానంలో ఉండేది విజయ్ ఆంటోనీ బిచ్చగాడు మూవీ. ఈ సినిమా కేవలం 50 లక్షల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో రిలీజ్ అయ్యి ఏకంగా 16.80 కోట్ల షేర్ అందుకుంది. అంటే ఈ మూవీని తెలుగులో రిలీజ్ చేసిన నిర్మాతకి 16.20 కోట్ల ప్రాఫిట్ వచ్చింది. ఇప్పటి వరకు వచ్చిన డబ్బింగ్ సినిమాలలో ఇదే హైయెస్ట్ షేర్ పర్సెంటేజ్ అని చెప్పాలి. దీని తర్వాత కన్నడంలో రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన కాంతారా మూవీ తెలుగులో 2 కోట్ల బిజినెస్ వేల్యూతో రిలీజ్ అయ్యింది. మూవీ ఏకంగా 29.65 కోట్ల షేర్ ని లాంగ్ రన్ లో కలెక్ట్ చేసింది. ఈ మూవీ కలెక్షన్స్ ద్వారా తెలుగులో రిలీజ్ చేసిన గీతా ఆర్ట్స్ కి 27.65 కోట్ల ప్రాఫిట్ వచ్చింది. కన్నడ సినిమాకి ఈ స్థాయిలో రావడం టాలీవుడ్ చరిత్రలోనే ఫస్ట్ టైం అని చెప్పాలి. నెక్స్ట్ సూపర్ స్టార్ రజినీకాంత్ జైలర్ చిత్రం అత్యంత ప్రాఫిటబుల్ మూవీగా తెలుగులో నిలిచింది. 12 కోట్ల బిజినెస్ తో తెలుగులో రిలీజ్ అయిన జైలర్ మూవీ ఏకంగా 47.90 కోట్ల షేర్ వసూళ్లు చేసింది. ఓవరాల్‌గా 35.90 కోట్ల ప్రాఫిట్ ఈ సినిమా ద్వారా వచ్చింది. రజినీకాంత్ కెరియర్ లోనే తెలుగులో హైయెస్ట్ ప్రాఫిట్ అందుకున్న మూవీగా జైలర్ నిలిచింది.

# నాగ్ అశ్విన్ కూడా యూనివర్స్ అంటున్నాడంటే..



యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఎవడే సుబ్రహ్మణ్యం మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు. ఈ మూవీ నాని కెరియర్‌లో బెస్ట్ మూవీస్ లో ఒకటిగా నిలిచింది. దీని తర్వాత మహానటి సావిత్రి బయోపిక్‌ని తెరపై ఆవిష్కరించి సూపర్ సక్సెస్ అందుకున్నాడు. కీర్తి సురేష్ ఈ చిత్రంతో స్టార్ హీరోయిన్ అయిపోయింది. అలాగే నేషనల్ అవార్డు కూడా అందుకుంది. ఈ సారో మూడో చిత్రంతో నాగ్ అశ్విన్ పాన్ వరల్డ్‌కి గురి పెట్టాడు. ఇప్పటి వరకు ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై ఎవరూ టచ్ చేయని ఫ్యూచరిస్టిక్ జోనర్‌లో కల్కి 2898ఏడీ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇండియన్ మైథాలజీ బేస్ చేసుకొని శ్రీమహావిష్ణు 10వ అవతారం కల్కి రాకని ముందు తెరపై చూపించబోతున్నాడు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రెడీ అవుతోన్న ఈ సినిమా జూన్ 28న వరల్డ్ వైడ్ గా 22 భాషలలో రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. త్రివిక్రమ్ రియాక్షన్ ఏంటీ.. కచ్చితంగా కల్కి 2898ఏడీ మూవీతో ఇండియన్ సినిమా స్టాండర్డ్స్‌ని ప్రపంచానికి చూపించే ప్రయత్నం నాగ్ అశ్విన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం యంగ్ డైరెక్టర్స్ అందరూ కూడా సినిమాటిక్ యూనివర్స్‌లను బిల్డ్ చేస్తున్నారు. హాలీవుడ్‌లో మార్వెల్, ఎక్స్ మెన్, స్టార్ వార్ తరహాలోనే ఒకే రకమైన కథలని సీక్వెల్స్‌గా ఒకదానికొకటి లింక్ చేస్తూ చేస్తు న్నారు. లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో మాఫియా బ్యాక్ డ్రాప్ కథలని తెరకెక్కిస్తున్నారు. ఓ క్లారిటీ ఇచ్చేసిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీమ్ తెలుగులో ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో సూపర్ హీరో స్టోరీస్‌ని తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో ఇప్పటికే హనుమాన్ మూవీ వచ్చింది. ఇప్పుడు రణవీర్ సింగ్‌తో ఓ మూవీ అవుతోంది. జై హనుమాన్ కూడా నెక్స్ట్ ప్లానింగ్‌లో ఉంది. ఇప్పుడు నాగ్ అశ్విన్ కూడా కల్కి 2898ఏడీని సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగానే చేయబోతున్నాడంట. ఈ విషయాన్ని నాగ్ అశ్విన్ ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్లు తెలుస్తోంది. కల్కి2898ఏడీ మూవీ యూనివర్స్ కథలలో ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ అని పేర్కొన్నారు. దీని ద్వారా ఈ కథకి కొనసాగింపు ఉండబోతోందని స్పష్టం అవుతోంది. మార్వెల్ సిరీస్ తరహాలోనే కల్కి సిరీస్ కూడా ఉంటుందనే ప్రచారం ప్రస్తుతం నడుస్తోంది. గతంలో హీరో రానా కూడా ఓ ఇంటర్వ్యూలో కల్కికి కొనసాగింపుగా మార్వెల్ సిరీస్ తరహాలో చాలా మూవీస్ వస్తాయని చెప్పారు.




# వినాయక్ ఎక్కడున్నారు.. ఏమిచేస్తున్నారు

టాలీవుడ్‌లో కమర్షియల్ డైరెక్టర్‌గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న స్టార్ దర్శకుడు వివి వినాయక్. ఆది సినిమాతో దర్శకుడిగా కెరియర్ స్టార్ట్ చేసిన వినాయక్ స్టార్ హీరోలు అందరితో ఇంచుమించు సినిమాలు చేశారు. మేగ్జిమమ్ వినాయక్ నుంచి వచ్చిన మూవీస్ అన్ని కూడా యాక్షన్ బ్యాక్ డ్రాప్ కమర్షియల్ చిత్రాలే కావడం విశేషం. మెగాస్టార్ తో ఠాగూర్, ఖైదీ నెంబర్ 150 లాంటి మంచి కాన్సెప్ట్ సినిమాలు కూడా చేశారు. ఇక తెలుగులో చివరగా సాయి ధరమ్ తేజ్ తో ఇంటిలిజెంట్ అనే సినిమా చేయగా గత ఏడాది బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా హిందీలో ఛత్రపతి రీమేక్ చేశారు. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. తరువాత ఆయన నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సినిమా రాలేదు. అదుర్స్ 2 చేస్తారనే ప్రచారం నడిచింది. కానీ అది సాధ్యం అయ్యే అవకాశాలు లేవు. అలాగే మెగాస్టార్ చిరంజీవి వివి వినాయక్‌కి అవకాశం ఇచ్చారంటూ కథనాలు వినిపించాయి. అవి వాస్తవ రూపం దాల్చలేదు. ఇక బాలకృష్ణ తో కూడా మధ్యలో కొన్ని కథలపై చర్చలు జరిగినప్పటికీ అవి సెట్ కాలేదు. ఇదిలా ఉంటే గత కొంతకాలంగా వివి వినాయక్ బయట కనిపించడం లేదు. సినిమా ఈవెంట్స్ లలో కూడా పాల్గొనడం లేదు. దీంతో వినాయక్ ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు అనే ప్రశ్న ఇప్పుడు సోషల్ మీడియాలో వినిపిస్తోంది. దీనిపై మీడియా సర్కిల్ లో రకరకాల ప్రచారాలు నడుస్తున్నాయి. వివి వినాయక్ పూర్తిగా ఫిట్నెస్ పై ఫోకస్ చేస్తున్నారు అని, అందుకే ప్రస్తుతం అతను ఇంటికే పరిమితం అయ్యారంటూ జోరుగా కథనాలు ప్రచారం అవుతున్నాయి. అలాగే హెల్త్ విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్లు రకరకాలుగా కథనాలు వస్తున్నాయి. గతంలో దిల్ రాజు బ్యానర్ లో వివి వినాయక్ హీరోగా శీనయ్య అనే మూవీని స్టార్ట్ చేశారు. ఆ సినిమా కోసం వినాయక్ స్లిమ్ అయ్యారు. కొంత షూటింగ్ కూడా అయ్యింది. ఎందుకనో ఆ మూవీ అర్ధాంతరంగా ఆగిపోయింది. దిల్ రాజు కూడా పూర్తిగా శీనయ్య మూవీ గురించి మరిచిపోయారు. తరువాత వినాయక్ ఛత్రపతి హిందీ రీమేక్ తో బిజీ అయ్యారు. ఆ సినిమా రిలీజ్ అయిన తర్వాత నుంచి వినాయక్ పూర్తిగా మీడియాకి దూరంగా ఉన్నారు. ఆయన పై సోషల్ మీడియాలో భిన్నమైన ప్రచారాలు నడుస్తూ ఉండటంతో వినాయక్ అభిమానులు ఆయన కమ్ బ్యాక్ ఇవ్వాలని అనుకుంటున్నారు. ఇక రూమర్స్ కి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నారు. మళ్ళీ వినాయక్ మునుపటిలా సినిమాలతో బిజీ కావాలని కోరుకుంటున్నారు. మరి అది ఎంత వరకు సాధ్యం అవుతుందనేది వేచి చూడాలి.

# త్రివిక్రమ్ రియాక్షన్

మాస్ ఆడియన్స్ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకున్న విశ్వక్ సేన్ ఈసారి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాపై నెలకొన్న బజ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారిపోయింది. చాలా రోజులుగా బాక్స్ ఆఫీస్ వద్ద సరైన సక్సెస్ లు పడడం లేదు. దీంతో ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీకి ఈ సినిమా మంచి బూస్ట్ ఇచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమా వెనుక త్రివిక్రమ్ కూడా ఒక భాగమని అందరికీ తెలిసిన విషయమే. ఆయన శిష్యుడు కృష్ణ చైతన్య ఈ సినిమాను డైరెక్ట్ చేశాడు. ఇక సితార ఎంటర్టైన్మెంట్స్ లో త్రివిక్రమ్ భార్య సౌజన్య కూడా ఈ సినిమా ప్రొడక్షన్లో ఒక నిర్మాతగా ఉన్నారు. సౌజన్య ఫార్చ్యూన్ ఫోర్ ఎంటర్టైన్మెంట్స్ తో కలిసి సితార ఎంటర్టైన్మెంట్స్ పలు భిన్నమైన సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఇక గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా ఇప్పుడు ఈ కలయికలో బిగ్గెస్ట్ సక్సెస్ గా నిలిచే అవకాశం ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై పాజిటివ్ వైబ్రేషన్స్ ఒక రేంజ్ లో క్రియేట్ అయ్యాయి. అయితే ఈ సినిమాను త్రివిక్రమ్ రీసెంట్ గా తన ఇంట్లో ప్రత్యేకంగా క్యూబ్ ద్వారా వీక్షించినట్లుగా తెలుస్తోంది. ఇక సినిమా చూసిన తర్వాత ఆయన వెంటనే డైరెక్టర్ కృష్ణచైతన్యను తన ఇంటికి పిలిపించుకొని అభినందించారు. సినిమా చూసిన తర్వాత త్రివిక్రమ్ ఎంతో ఆనందంగా ఫీల్ అయ్యారని తెలుస్తోంది. ఇప్పటివరకు ఎన్నో రకాల కమర్షియల్ సినిమాలు వచ్చాయి. కానీ ఇది మాస్ కమర్షియల్ యాంగిల్ లో ఒక డిఫరెంట్ మూవీ అని దర్శకుడి పై ఆయన ప్రశంసలు కురిపించినట్లుగా తెలుస్తోంది. మొత్తానికి అవుట్ పుట్ పై త్రివిక్రమ్ కూడా పాజిటివ్ రియాక్షన్ ఇవ్వడంతో చిత్ర యూనిట్ మరింత నమ్మకంగా కనిపిస్తోంది. ఇక మరికొన్ని గంటల్లో ఈ సినిమా ప్రీమియర్స్ ద్వారా హడావిడి మొదలు పెట్టబోతోంది. మొదటి రోజు బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్స్ అందుకునే అవకాశం ఉంది. ఒక విధంగా చెప్పాలి అంటే విశ్వక్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ అందుకునే మూవీగా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ట్రెండ్ సెట్ చేస్తుందని సమాచారం. ఇక ఈ సినిమాలో నేహా శెట్టి అంజలి కీలకపాత్రలో నటించగా యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు.





# మూడుగా ఇళయదళపతి



ఇళయదళపతి విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ అనేది ఈ టైటిల్ మీనింగ్. టైం ట్రావెల్ కాన్సెప్ట్ తో వెంకట్ ప్రభు ఈ చిత్రాన్ని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే పనిలో ఉన్నారు. మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో విజయ్‌కి జోడీగా కనిపించబోతోందంట. ఇదిలా ఉంటే ఈ సినిమాలో విజయ్ డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇప్పటికే స్పష్టత వచ్చింది. ఇందులో ఒక క్యారెక్టర్‌లో టీనేజ్ యువకుడిగా కూడా విజయ్‌ని చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్యారెక్టర్ కోసం సరికొత్త టెక్నాలజీ ఉపయోగించి లుక్స్ పరంగా వేరియేషన్ తీసుకొచ్చారంట. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ మూవీ రెడీ అవుతోంది. దళపతి విజయ్ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకొని గోట్ మూవీ చేస్తున్నారు. ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాకి సంబంధించి మరో ఇంట రెస్టింగ్ న్యూస్ బయట కొచ్చింది. ఈ చిత్రంలో మరో ఆసక్తికరమైన పాత్రలో కూడా విజయ్ కనిపించబోతున్నాడంట. ఈ క్యారెక్టర్‌ని రివీల్ చేయకుండా ప్రేక్షకులకి సర్ప్రైజ్ ఇవ్వడం కోసం దర్శకుడు వెంకట్ ప్రభు సీక్రెట్‌గా ఉంచారంట. మూవీలో ఆ రోల్‌కి చాలా ప్రత్యేకత ఉంటుందంట. ఈ న్యూస్ బట్టి గోట్‌లో దళపతి విజయ్ నుంచి ట్రిపుల్ ట్రీట్ ప్రేక్షకులకి అందనుందనే మాట వినిపిస్తోంది. అంటే మూడు విభిన్నమైన లుక్స్‌తో విజయ్ ఆకట్టుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే గోట్ మూవీ రిలీజ్ కానుంది. దీని తర్వాత విజయ్ మరొక్క సినిమా మాత్రమే చేయనున్నాడు. ఇప్పటికే విజయ్ రాజకీయ పార్టీని స్థాపించి తమిళ రాజకీయాలలో కీలక భూమిక పోషించడానికి రెడీ అవుతున్నాడు. మరొక్క మూవీ కంప్లీట్ చేసి పూర్తి స్థాయిలో రాజకీయాలపై ఫోకస్ చేయనున్నారు. సుధీర్ బాబు తుపాకుల మోత రెండేళ్ల తర్వాత తమిళనాడులో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా రెడీ అవుతున్నారు. రాజకీయాలలోకి రావడంతో సినిమాలు పూర్తిగా మానేస్తున్నట్లు విజయ్ ప్రకటించాడు. ఈ కారణంగానే గోట్ మూవీ పైన ఫ్యాన్స్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. గోట్‌తో పాటు రాబోయే సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ అయితే ఫ్యాన్స్‌కి గొప్ప ట్రీట్‌లా ఉంటుందని అభిమానులు భావి స్తున్నారు. డైరెక్టర్ వెంకట్ ప్రభు చివరిగా తెలుగులో కస్టడీ మూవీతో డిజాస్టర్ అందుకున్నారు. అయితే తన స్టామినా ఏంటనేది గోట్ మూవీతో మళ్ళీ చూపించుకోవాలని గట్టిగానే కష్టపడుతున్నారు.

# వెకేషన్‌లో నయన్ విఘ్నేష్

భర్త విఘ్నేష్‌తో నయన్ రొమాంటిక్ లైఫ్‌కి సంబంధించిన ప్రతిదీ బహిరంగమే. ఎందులోనూ దాపరికం లేదు. తన ఇన్ స్టాలో రొమాంటిక్ లైఫ్‌కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను నయనతార రివీల్ చేస్తుంది. కానీ ఈసారి మునుపటి కంటే చిల్లింగ్‌గా కనిపిస్తోంది ఈ జంట. రొమాన్స్ రొమాన్స్ రొమాన్స్... నయన్ తగ్గేదేలే అంటూ చెలరేగుతోంది. సూపర్‌స్టార్ నయనతార తన భర్త, దర్శక నిర్మాత విఘ్నేష్ శివన్‌తో కలిసి విదేశీ విహారయాత్రను ఆస్వాధిస్తోంది. హాం కాంగ్ యాత్ర నుంచి చాలా విజువల్స్ ఇప్పటికే వెబ్ ని ముంచెత్తుతున్నాయి. ఈ అందమైన జంట ఒకరితో ఒకరు విలువైన







సమయాన్ని గడుపుతున్నారు. ఓవైపు కఠినమైన షెడ్యూల్ ఉన్నప్పటికీ ఈ జంట కొద్దిరోజుల పాటు సెలవులు తీసుకున్నారు. హాంకాంగ్ లో వారి గది నుండి అత్యంత అద్భుతమైన నగర వీక్షణ స్పష్టంగా అర్థమవుతోంది. ఆకాశహర్మ్యంలోంచి ఈ జంట సుదూర తీరాలను వీక్షిస్తోంది. షికార్ల పరంగా తగ్గేదేలే అంటున్నారు ఈ హాట్ కపుల్. కార్తికేయ నయనతార తన హబ్బీతో రొమాంటిక్‌గా కనిపిస్తున్న ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్‌గా మారాయి. తన భర్తతో కలిసి హాంకాంగ్ వీధుల్లో స్వేచ్ఛగా షికారు చేస్తున్నప్పుడు ఒకరికొకరు చేతులు కలిపి నడుస్తూ కనిపించారు. కొన్ని ఫోటోల్లో ఈ జంట బహిరంగంగా ఒకరిపై ఒకరు ప్రేమను ప్రదర్శించడం..అలాగే నగర సౌందర్యాన్ని అన్వేషించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. నయనతార గ్రాఫిక్-ప్రింటెడ్ బ్లూ స్వెట్‌షర్ట్, బ్లాక్ షార్ట్స్ లో కనిపించగా.. విఘ్నేష్ గ్రాఫిక్-ప్రింటెడ్ బ్లాక్ టీ-షర్ట్ - గ్రే ప్యాంట్ ధరించాడు. తుపాకుల మోత కెరీర్ మ్యాటర్‌కి వస్తే.. నయనతార తదుపరి మలయాళ చిత్రం 'డియర్ స్టూడెంట్స్'లో కనిపించనుంది.



# 'హనుమాన్'

## ఎఫెక్ట్.. మధ్యలో విజయ్

ప్రముఖ నిర్మాత డివివి దానయ్య వారసుడు కళ్యాణ్‌ను హీరోగా పరిచయం చేయబోతున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది. అధీరా అనే టైటిల్ తో పాన్ ఇండియా రేంజ్ మూవీని ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రకటించారు. ఆ మధ్య పోస్టర్ మరియు టీజర్ ను కూడా విడుదల చేసి హడావుడి చేయడం జరిగింది.అన్ని అనుకున్నట్లు జరిగి ఉంటే హనుమాన్ సినిమా తర్వాత వెంటనే దర్శకుడు ప్రశాంత్ వర్మ 'అధీరా' ను మొదలు పెట్టాల్సి ఉంది. కానీ హనుమాన్ సినిమా ఎవరూ ఊహించనంత భారీగా విజయాన్ని సొంతం చేసుకుంది. దాంతో ప్రస్తుతం హనుమాన్ కు సీక్వెల్‌గా జై హనుమాన్ ను రూపొందించే పనిలో ప్రశాంత్ వర్మ పడ్డాడు. కార్తికేయ సరే జై హనుమాన్ తర్వాత అయినా అధీరా ని మొదలు పెట్టేనా అంటే అది కూడా సాధ్యం అయ్యేలా లేదు. ఎందుకంటే ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరో రణ్వీర్ సింగ్ తో ప్రశాంత్ వర్మ సినిమా కన్ఫర్మ్ అయ్యింది. కనుక అధీరా సినిమా ను ప్రశాంత్ వర్మ పూర్తిగా వదిలేసినట్లే అనే చర్చ జరుగుతుంది. తాను బిజీగా ఉండటం వల్ల దర్శకుడు ప్రశాంత్ వర్మ అధీరా బాధ్యతను కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ కి అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అందుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. తుపాకుల మోత నా సామి రంగ సినిమాతో దర్శకుడిగా మంచి పేరు సొంతం చేసుకున్న దర్శకుడు విజయ్ బిన్నీ ఖచ్చితంగా అధీరా కు న్యాయం చేస్తాడు అనే నమ్మకంతో ప్రశాంత్ వర్మ ఉన్నాడట. నిర్మాత దానయ్య ను ఒప్పించేందుకు గాను ప్రయత్నాలు చేస్తున్నాడట. కథ మరియు స్క్రీన్ ప్లే పూర్తి బాధ్యత ప్రశాంత్ వర్మ చూసుకుంటూ దర్శకత్వ బాధ్యతలు మాత్రం విజయ్ బిన్నీ కి ఇవ్వబోతున్నట్లు సమాచారం అందుతోంది. ఈ విషయమై దానయ్య కాంపౌండ్ నుంచి త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. కళ్యాణ్‌ను వెంటనే హీరోగా పరిచయం చేయాలనే పట్టుదలతో ఉన్న నిర్మాత దానయ్య అధీరా ముందుకు సాగాలంటే దర్శకుడి మార్పుకు ఓకే చెప్పే అవకాశాలు ఉన్నాయి అంటూ మీడియా సర్కిల్స్ లో కూడా చర్చ జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ గురించి అతి త్వరలోనే ఏదో ఒక క్లారిటీ రానుంది.



# వివాదాల్లో సంగీతం నిన్న ఇళయరాజా.. నేడు కీరవాణి

**కొన్ని వివాదాలు ఆశ్చర్యకరంగా ఉంటాయి. లేకపోతే రాముడిపై రాసిన 16వ శతాబ్దం నాటి రామచరిత మానస్ రాజకీయ వివాదానికి కేంద్ర బిందువుగా మారటమేంటి? ప్రస్తుతం కొన్ని వారాలుగా రామచరిత మానస్ మీద మేధావి వర్గాల్లో ఎక్కువ చర్చ జరుగుతోంది. మహిళలు, దళితుల పట్ల దీనిలో వివక్ష కనిపిస్తుందని కొందరు చెబుతుంటే, మరికొందరు మాత్రం ఇలా చెప్పడాన్ని తప్పుపడుతున్నారు. నిరసనల్లో భాగంగా రామచరిత మానస్‌లోని కొన్ని పేజీలను తగులబెడుతున్న వీడియోలు, ఫొటోలు పోయిన నెలలో కనిపించాయి. ఈ గ్రంథాన్ని విమర్శిస్తున్న వారిని, కించపరుస్తున్న వారిని అరెస్టు చేయాలని నిరసనలు మొదలయ్యాయి. అది పక్కన పెడితే వారం నుంచి ఇళయరాజాపై సోషల్ మీడియాలో పోస్ట్‌ల వర్షం కురుస్తోంది. కొందరు ఆయన ఫొటో పెట్టి ఏకంగా తిట్టిపోశారు. ఇంతకీ ఆయన చేసిన తప్పేంటి?**


ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా 'మంజుమ్మల్ బాయ్స్' నిర్మాణ సంస్థకు లీగల్ నోటీసులు పంపారు. తన అనుమతి లేకుండా ఓ పాటను ఆ సినిమాలో ఉపయోగించారని పేర్కొన్నారు. ఇది కాపీరైట్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఆరోపించారు. యథార్థ కథ ఆధారంగా రూపొందిన 'మంజుమ్మల్ బాయ్స్'చిత్రంలో గతంలో ఇళయరాజా కంపోజ్ చేసిన 'గుణ'లోని పాటను వాడారు. 'కమ్మని ఈ ప్రేమ లేఖనే రాసింది హృదయమే..' పాటను క్లైమాక్స్‌లో ఉపయోగించారు. అయితే, తన అనుమతి లేకుండా ఈ హిట్ సాంగ్‌ను వాడుకున్నారని 'మంజుమ్మల్ బాయ్స్' చిత్ర నిర్మాణ సంస్థకు ఇళయరాజా తరఫు న్యాయవాది లీగల్ నోటీసులు పంపారు.

సినిమాలో పాటను ఉపయోగించాలంటే సంగీత దర్శకుడి దగ్గర అనుమతి తీసుకోవాలని, లేదంటే కాపీరైట్‌ను ఉల్లంఘించినట్లేనని నోటీసులో పేర్కొన్నారు. దీనిపై చిత్రబృందం స్పందించాల్సి ఉంది. ఇక పాటలను అనుమతి లేకుండా స్టేజ్ షోలలో పాడకూడదని, సినిమాల్లోనూ ఉపయోగించకూడదని గతంలో ఇళయరాజా ఆంక్షలు విధించారు. ఆయన పాట ఆయన ఇష్టం. ఆయనే నోటిసు పంపుకున్నారు. మధ్యలో జనాలకేం పని.. ఆయన ఆల్రెడీ ఆ పాట నిమిత్తం నిర్మాత దగ్గర డబ్బులు తీసుకున్నారు కదా. అయినా ఈ కక్కుర్తి ఎందుకు అని తిట్టిపోయటం మొదలెట్టారు. కాపీ రైట్స్ యాక్ట్ గురించి మరి కొందరు యాకవరు పెడుతున్నారు. ఆయన గెలవడు ఓడిపోతాడని అంటు న్నారు. ఎందుకు అంత గొప్ప సంగీత జ్ఞానిపై అంత విద్వేషం అర్థం కాదు.



మరో విషయం రజనీకాంత్ నటిస్తున్న 'కూలీ' నిర్మాణ సంస్థకు కూడా ఇళయ రాజా ఇటీవల లీగల్ నోటీసులు పంపారు. ఈ సినిమా టైటిల్ టీజర్ విడు దల చేయగా.. అందులో రజనీకాంత్ గతంలో నటించిన 'తంగమగన్'లోని 'వా వా పక్కమ్ వా' పాట బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఉపయోగించారు. ఇది తాను కంపోజ్ చేసిన పాట అని ఇళయరాజా పేర్కొన్నారు. తన అనుమతి లేకుండా వాడారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ మ్యూజిక్‌ను వెంటనే తొలగించాలని, లేకుంటే ఆ పాటకు అనుమతి తీసుకోవాలని సన్ పిక్చర్స్‌కు ఇళయరాజా నోటీసు పంపారు. అలా చేయకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉం టుందని హెచ్చరించారు. అదంతా ఇళయరాజా ఇష్టం. ఆయన సంగీతంపై ఉండే మేధోపర హక్కుల గురించి ఆయనకు మాట్లాడే హక్కు ఉందని మర్చిపోకూడదు.

ఇక ఇప్పుడు కీరవాణి వంతు వచ్చింది. ఉద్యమ సమయంలో యావత్ తెలంగాణ సమాజాన్ని ఉర్రూతలూగించిన జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఎంపిక చేయాలని గతంలో నిర్వహించిన రాష్ట్రమంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అలాగే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 2న నిర్వహించనున్న బహిరంగసభలో 'జయ జయహే తెలంగాణ'కు సంబంధించిన రెండు వెర్షన్లను అధికారికంగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'పూర్తి స్థాయి గేయాన్ని ఓ వెర్షన్‌గా, సంక్షిప్తీకరించిన గేయాన్ని మరో వెర్షన్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గేయ రచయిత అందెశ్రీ, సినీ సంగీత దర్శకుడు కీరవాణితో ఇప్పటికే సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా కొన్ని బయటకొచ్చాయి.




ఇక ఈ పాటని స్వరపరిచే బాధ్యతల్ని టాలీవుడ్ ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణికి తాజాగా అప్పగించటం వివాదానికి మూలమైంది. కానీ ఇప్పుడు ఈ పాట విషయంలో లేనిపోని వివా దాలు చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణ సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ తాజాగా ఓ లేఖ విడుదల చేసింది.

''జయ జయహే తెలంగాణ' పాటకు కీరవాణిని సంగీ తం అందించమని కోరటం చారిత్రక తప్పిదం అవు తుంది. తెలంగాణ అస్తిత్వం మీకు తెలియంది కాదు, మన ఉద్యోగాలు, మన అవకాశాలు మనకే కావాలి అనే నినాదంతో తెలం గాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. సకల జనుల సహకారంతో ఎంతో మంది అమర వీరుల త్యాగ ఫలంగా ఏర్పడింది మన తెలంగాణ రాష్ట్రం. ఇంతటి ఖ్యాతి గడించిన మన రాష్ట్ర గీతాన్ని పక్క రాష్ట్రాల వాళ్ళు పాడట మేంటి? అలా చేయడం అంటే మన తెలంగాణ కళాకారులని అవమానిం చడమే అవుతుంది. ఎంతో ప్రతిభావంతులు మన తెలంగాణాలో ఉన్నారు మన తెలంగాణ కళాకారులకు ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చి తెలంగాణ కళాకా రులకి గౌరవాన్ని ఇస్తారని ఆశిస్తున్నాం' అని తెలంగాణ సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది.


తెలంగాణ గీతానికి కీరవాణి సంగీతాన్ని అందించడంపై నేత ప్రవీణ్ కుమార్ అభ్యంతరం తెలిపారు. అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతంపై ఆంధ్రా సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి పెత్తనం ఏంటని ప్రశ్నించారు. తెలం గాణ ఏర్పడి పదేళ్లు గడిచాక.. గీత స్వర కల్పనకు మళ్లీ ఇప్పుడేం అవసర మొచ్చిందని ప్రవీణ్ ట్వీట్ చేశారు.

తెలంగాణ కవులపై ఆంధ్ర సంగీత దర్శకుల పెత్తనం ఇంకెంత కాలమన్న ఆయన.. కీరవాణి స్వరకల్పన చేయడానికి నాటు నాటు పాట కాదని ఘాటుగా స్పందించారు. ఈ వివాదంపై సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్‌లో స్పందించారు. రాష్ట్ర గీత రూపకల్పన బాధ్యతలు అందె శ్రీకి ఇచ్చామని సీఎం చెప్పారు.

ఈ గీతాన్ని స్వరపరచడానికి సంగీత దర్శకుడు కీరవాణికి అవకాశం ఇవ్వడం పట్ల ఆయన మద్దతుదారులు కూడా తమదైన వాదన వినిపిస్తున్నారు. 30ఏ ళ్లకు పైగా తన సంగీత ప్రస్తానాన్ని హైదరాబాద్లోనే కొనసాగిస్తున్న ఆస్కార్ విజేత కీరవాణి ఈ పాటను స్వరపరచడానికి అర్హుడని వారంటున్నారు. కళలకు, కళాకారులకు ప్రాంతీయతనా ఆయన ఏనాడు తన మూలాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు వెళ్లాలని ఆలోచన కానీ, ఆ దిశగా చర్యలు కానీ చేయలేదని చెబుతున్నారు.

కళకు, కళాకారులకు ప్రాంతీయత ఆపాదించరాదు అని కొంతమంది అంటు న్నారు. అంతేకాదు కీరవాణికి తెలంగాణ ప్రాంత పాటలతోనూ అనుబంధం ఉందని పీపుల్స్ ఎన్కౌంటర్‌కు తెలంగాణ ప్రాంత నేపథ్యంతో అద్భుతమైన పాటలు ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. 'లాలూ దర్వాజా లస్కర్ బోనాల్ పండుగ కొస్తనని' రాకపోతివి అంటూ ఇప్పటికీ ఎవరూ మర్చిపోకుండా తెలంగాణ బాణీలో సాగిన పాట కీరవాణి చేసినదేనని చెబుతున్నారు.

ఏదేమైనా తెలుగులో ఎన్నో దశాబ్దాల నుంచి సంగీత దర్శకుడు, గాయకుడిగా పేరు తెచ్చుకున్న కీరవాణి.. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'నాటు నాటు' గీతంతో అత్యంత ప్రతిష్ఠాత్మక ఆస్కార్ కూడా అందుకున్నారు. ఈ క్రమంలోనే తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బాధ్యతల్ని కీరవాణికి అప్పగించి ఉం టారు. కానీ ఇప్పుడు వస్తున్న విమర్శల దృష్ట్యా తర్వాత ఏం జరుగుతుందో చూడాలి. వివాదాలకు దూరంగా ఉండే కీరవాణి ఏమంటారో ...వినాలి.



సూర్యప్రకాశ్ జోశ్యుల
-మూవీ క్రిటిక్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



కరీనాకపూర్